తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శుక్రవారం । ఆగస్టు । 23 । 2024
జనరల్ న్యూస్ 03

# డాక్టర్ మమిత చిత్రపటానికి నివాళులు అర్పించిన రాయన్న సేన





**ఆలూరు/హొలగుంద, ఆగస్టు 22(పీపుల్స్ మోటివేషన్):**

గురువారం రోజు హొలగుంద మండల కేంద్రంలోని స్థానిక జూనియర్ ఇంటర్మీడియట్ కళాశాలలో సంగొల్లి రాయన్న సేన ఆలూరు తాలూకా ప్రధాన కార్యదర్శి మంజునాథ్ గౌడ్ ఆధ్వర్యంలో.... కాలేజ్ ప్రిన్సిపల్ ప్రవీణ మేడమ్ అధ్యక్షతన డాక్టర్ మమిత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంగొల్లి రాయన్న సేన తాలూకా ప్రధాన కార్యదర్శి మంజునాథ్ గౌడ్, కనకశ్రీ యూత్ ఎస్కే గిరి,కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రవీణ మాట్లాడుతూ.. ఈనెల ఆగస్టు 8వ తారీఖున కలకత్తాలో జరిగిన అత్యాచారం చాలా బాధాకరమైన విషయమని ప్రభుత్వం ఇలాంటి ఘటనపై ఎన్నో చట్టాలు తీసుకొచ్చిన కానీ చట్టాలు చుట్టాలుగా మారుతున్నాయని, మనుషుల్లో మార్పు రావాలని, అందరూ మానవత్వంతో సోదర సోదరీమణులుగా అందరూ కలిసి మెలిసిగా ఉండాలని భవిష్యత్తులో ఇలాంటి ఘటన జరగకుండా చూసుకునే బాధ్యత రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వల పై ఎంతగానో ఉందని, అలాగే డాక్టర్ మమీత కుటుంబానికి ప్రభుత్వం అదుకోవని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగొల్లి రాయన్న సేన ఆలూరు తాలూకా ప్రధాన కార్యదర్శి మంజునాథ గౌడ్, కనక శ్రీ యూత్ ఎస్కే గిరి, కాలేజీ ప్రిన్సిపల్ ప్రవీణ మేడం, మండల అధ్యక్షులు చిన్న, నగప్ప, హనుమంతు, బీరప్ప, భువప్ప, మరియు కాలేజ్ తోటి ఉపాధ్యాయులు మరియు 200 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# 2 ఎకరాల్లో పంట నష్టం.. రైతు నాగలింగడు ఆవేదన





**ప్యాపిలి/నంద్యాల, ఆగస్టు 22 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్యాపిలి మండలంలోని కలచట్ల గ్రామానికి చెందిన డైలీ నాగలింగడు అనునతనికి సంబంధించిన 2 ఎకరాల పొలంలో పెట్టిన టమోటా పంట గత రాత్రి కురిసిన విస్తారమైన వర్షానికి నీట మునిగింది నోటి కాడికి వచ్చిన పంట వర్షార్పణం కావడంతో ఆ రైతు కన్నీటి పర్యాంతం చెందాడు. ఒక లక్ష రూపాయలను అప్పు తెచ్చి పంట పెడితే కురిసిన వర్షానికి నేల పాలు కావడంతో ఇక ఆ రైతుకు దిక్కు తోచక అయోమయానికి గురి అయ్యాడు ఇలాంటి రైతులు మండల వ్యాప్తంగా వందల కొద్ది ఉన్నారు. కావున సంబంధించిన అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో తిరిగి నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా ఎ సత్వర చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు వేడుకుంటున్నారుస్థానిక , నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు అధికారులను సమన్వయపరిచి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మాకు న్యాయం చేయాలని కోరుకుంటున్నాం.

# ఇరిగేషన్ స్థలం కబ్జా

**ఎటువంటి అనుమతులు లేవని చెప్పిన అధికారులు**

**యు కొత్తపల్లి/ పిఠాపురం, ఆగస్టు 22 (పీపుల్స్ మోటివేషన్):-**





ఉప్పాడ వీవర్స్ కాలనీ వద్ద ఇరిగేషన్ స్థలం పై ఎటువంటి అనుమతి లేకుండా ప్రభుత్వ డ్రైనేజీ ఉన్న సంగతి మనందరికీ తెలిసినదే మనం ప్రతినిత్యం వాడే చెత్తాచెదారం మురికి నీరు ఆ డ్రైనేజీ నుంచి వేరే ప్రాంతం వెళ్లడం అనేది మన అందరికీ తెలిసిన విషయం!! ఈ మధ్య కాలంలో కొంతమంది వస్త్ర వ్యాపారులు ఆ డ్రైనేజీపై ప్రభుత్వ ద్వారా ఎటువంటి అనుమతులు తీసుకోకుండా సొంతంగా అక్రమ కట్టడాలు నిర్మించారు!!! ఇది చూసిన కాలనీవాసులు పని ముందుకు వెళ్లకుండా అభ్యంతరం వ్యక్తం చేసి నిలుపుదల చేశారు. ఇదే విషయాన్ని ఇరిగేషన్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి చూసి వెళ్లారా తప్ప చర్యలు తీసుకుపోవడం గమనర్గం!!!కాలువలపై ఆక్రమణలు ప్రజలకు తలనొప్పిగా మారాయి. కాలువలు ఉంటున్నట్టు కూడా తెలియని విధంగా ఆక్రమణలు వెలిశాయి. దీంతో ఎక్కడికక్కడ మురుగునీరు పేరుకుపోతుంది. చెత్తాచెదా రంతో నిండిపోవడంతో మురుగు కదలడంలేదు. కాలువల్లో పూడికతీసే మార్గం కూడా ఉండటంలేదు. కాలువలపై ఉన్న ఆక్రమణలను తొలగించి, మురుగు కాలువలు శు భ్రం చేయాలని పలుమార్లు పంచాయతీ అధికారులు విజ్ఞప్తి చేసినా చలనం ఉండటంలేదనే ఆరోపణలు వస్తున్నాయి. నిత్యం ఏదో మూలన డ్రైనేజీ కాలువలపై అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. అధికారులు చర్యలు తీసుకోకపోతుండటంతో ఈ నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు చర్యలు తీసుకొని అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# పట్టుదల, క్రమ శిక్షణ గల నటుడు చిరంజీవి

**- ఎందరికో ఆదర్శం మెగాస్టార్**

**- మెగాస్టార్ చిరంజీవి గారికి జన్మదిన శుభాకాంక్షలు**




**ఆళ్లగడ్డ, ఆగస్టు 22 (పీపుల్స్ మోటివేషన్):**

పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను గురువారం ఆళ్లగడ్డ జనసేన పార్టీ కార్యాలయంలో మెగా అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఆళ్లగడ్డ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వయంకృషితో సినీరంగంలో ఎన్నో విజయాలను అందుకుని, ఎన్నో అద్భుతమైన పాత్రలు పోషించిన ఆయన వెండితెర ఆణిముత్యం అని చెప్పారు. పట్టుదల, క్రమ శిక్షణ గల నటుడు చిరంజీవి అని, ఎందరికో ఆదర్శం మెగాస్టార్ చిరంజీవి అని, ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని ఆయన సేవలను కొనియాడారు. తరాలు మారినా చెక్కుచెదరని ప్రేక్షకాభిమానం ఆయన సొంతమన్నారు. ఆయన స్థాపించిన ఐ బ్యాంక్, బ్లడ్ బ్యాంక్ లు తనలోని మానవత్వానికి నిదర్శనమని, చిరంజీవి మరెన్నో విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. పేరు సార్థకం చేసుకునేలా ఆయన చిరంజీవిగా ఉండాలని, ఆయనకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు వెంకటసుబ్బయ్య, ఆంజనేయులు , గుర్రప్ప, చైతన్య ,రామకృష్ణ, లోకేష్ గౌడ్, ప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలందరికీ షేర్ చేయండి

**అమరావతి, ఆగస్టు 22 (పీపుల్స్ మోటివేషన్):-**

రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల మధ్య ఒంటరిగా ఉన్న మహిళ ఇంటికి వెళ్లేందుకు వాహనం దొరకని పక్షంలో పోలీసు హెల్ప్‌లైన్ నంబర్‌లను (1091) సంప్రదించవచ్చని పోలీసులు ఉచిత ప్రయాణ పథకాన్ని ప్రారంభించారు. వాహనాన్ని అభ్యర్థించవచ్చు మరియు అభ్యర్థించవచ్చు. వారు 24/7 గంటలు పని చేస్తారు. కంట్రోల్ రూమ్ వాహనం లేదా సమీపంలోని PCR వాహనంSHO వాహనం అతన్ని సురక్షితంగా అతని గమ్యస్థానానికి తీసుకెళ్తాయి. ఇది ఉచితంగా చేయబడుతుంది. మీకు తెలిసిన ప్రతి ఒక్కరికీ ఈ సందేశాన్ని వ్యాప్తి చేయండి. మీ భార్య, కుమార్తెలు, సోదరీమణులు, తల్లులు, స్నేహితులు మరియు మీకు తెలిసిన మహిళలందరికీ నంబర్‌ను పంపండి.. సేవ్ చేయమని వారిని అడగండి.. పురుషులందరూ దయచేసి మీకు తెలిసిన మహిళలందరికీ షేర్ చేయండి. అత్యవసర పరిస్థితుల్లో మహిళలు ఖాళీ సందేశం లేదా మిస్డ్ కాల్ ఇవ్వగలరు.. తద్వారా పోలీసులు మీ లొకేషన్‌ను కనుగొని మీకు సహాయం చేయగలరు. భారతదేశం అంతటా వర్తిస్తుంది.

# ప్యాపిలి మండలంలో బెల్టు షాపుల జోరు

**- ఆదాయం కోసం అక్రమ మార్గం**

**ప్యాపిలి, ఆగస్టు 22 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్యాపిలి మండలం లో విచ్చలా విడిగా బెల్టు షాపులు జోరందుకుంటు న్నాయి. రాచర్ల దగ్గర ప్రధాన రహదారుల ప్రక్కనే మద్యం బెల్ట్ షాపులు అధికంగా కొనసాగుతున్నాయి. అధికారులు ఎవరూ పట్టించుకోక పోవడంతోనే బెల్ట్ షాపులుపుట్టగొడుగుల్లా పుట్టకొస్తున్నాయి. హొటల్లు లోను, చిన్నచిన్న కిరాయి కొట్టు లోనూ మద్యం వ్యాపారం కొనసాగుతోంది. ప్రభుత్వ మద్యం షాపుల ఉద్యోగులు పాత పేర్లు గల బ్రాండ్లు ను బాటిల్ పై పది రూపాయలు అదనంగా తీసుకొని బెల్టు షాపులకు పంపిణీ చేస్తున్నట్లు ప్రజల్లో వినపడుతోంది. మద్యంపై కొత్త పాలసీని తీసుకొచ్చిన వైసీపీ ప్రభుత్వంలో అడ్డు అదుపు లేకుండా బెల్టు షాపుల వ్యాపారం కొనసాగుతూనే ఉంది. షాపుకు స్టాకు వస్తే పాత పేర్లు కలిగిన బ్రాండ్లు ఒకటో, రెండో పంపిణీ చేసి మిగతా వాటిని బెల్ట్ షాపులకు విక్రయిస్తున్నట్లు మద్యం బాబులే పేర్కొంటున్నారు. వైన్స్ షాప్ లో దొరకని మందు బెల్ట్ షాప్లలో దొరుకుతుంది బెల్ట్ షాపుల వద్ద బ్రాండ్ కలిగిన బాటిల్స్ లపై అదనంగా 50 రూపాయలు తీసుకుంటున్నట్లు చర్చనీ యాంశంగా కొనసాగుతోంది. ఎవరైనాపాత బ్రాండ్లు కలిగిన మద్యం అడిగితే లేదంటూ, ఏవేవో బ్రాండ్లను అంట గడుతు న్నారని, చేసేదేమీ లేక వాళ్ళు ఇచ్చే మధ్యాన్ని మందుబాబులు తీసుకొనే పరిస్థితి ఉందని మందుబాబులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం పోయినప్పటికీ, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటికీ మద్యం షాపుల ఉద్యోగులు అక్రమ సంపాదనకు ఏమాత్రం తగ్గలేదని స్థానికులు తెలిపారు. విచ్చలవిడిగా బెల్టు షాపులు కొనసాగు తున్నప్పటికీ సంబంధిత అధికారులెవరు పట్టించుకోలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం అక్టోబర్ ఒకటి నుండి మద్యం పాలసీని మారుస్తుందని,అప్పటిలోగా బెల్టు షాపులను అదుపు చేయాలని మండల కేంద్రవాసులు కోరుతున్నారు.అలాగే నాటుసారా చాలా విపరీతంగా విక్రయిస్తున్న పట్టించుకునే వారు లేరు అని ప్రజలు, మహిళలు అంటున్నారు. ఇప్పుడు వచ్చిన నూతన సీఐ ఒకసారి మండలంలో మట్కా,నాటు సారా,బెల్ట్ షాపులపై ద్రుష్టి పెట్టాలని కోరుచున్నారు.

